# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 09 సెప్టెంబర్ 2023


## వైఎస్ఆర్ జిల్లా పోలీసు వెబ్‌సైట్ ప్రారంభించిన ఎస్పీ



కడప క్రైం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: జిల్లా పోలీసు శాఖ ప్రజలకు మరింత విస్తృత సేవలందించేందుకు వీలుగా రూపొందించిన వైఎస్ఆర్ జిల్లా పోలీసు కడప పోలీస్. ఏపీ.గో.ఇన్ అధికారిక వెబ్‌సైట్‌ను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శుక్రవారం ప్రారంభించారు. వెబ్‌సైట్‌కు సాంకేతిక సహకారం అందించిన నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ అధికారులు, అతి తక్కువ సమయంలో వెబ్ సైట్ రూపొందించిన ఐటీ కోర్ టీం సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు వైఎస్ఆర్ జిల్లా పోలీసు వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు చెప్పారు. ప్రజలు ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు ఇవ్వవచ్చని వెబ్‌సైట్‌లో ఆయా పోలీసు స్టేషన్ల ఎస్సైలు, సీఐలు, సబ్ డివిజన్ల డీఎస్పీలు, ఇతర పోలీసు అధికారుల ఫోన్ నంబర్లు ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిగిఆందన్నారు. జిల్లాకు చెందిన ప్రజలు అధికారిక వెబ్ సైట్ ద్వారా అందించే సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, ఎస్ఐసీ (విశాఖపట్నం) ఐటీ విభాగం సీనియర్ డైరెక్టర్ ఎం.జిచంద్రశేఖర్, ఎన్ఐసీ కడప జిల్లా ఇన్ఫర్మాటిక్స్ ఆఫీసర్ డా.టి.ఆర్.విజయ్‌కుమార్, జిల్లా అదనపు ఇన్‌ఫార్మాటిక్స్ ఆఫీసర్ ఏపీ సత్యనారాయణ,ఐటీ కోర్ టీం, సిబ్బంది పాల్గొన్నారు.

### కడప నగరంలో

## 69.20 కోట్లతో డ్రైనేజి వ్యవస్థ

### టెండరు ఉత్తర్వులు జారీ

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త

కడప నగరంలో అస్తవ్యస్థంగా ఉన్న డ్రైనేజి వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు రపభుత్వం నిర్ణయం తీసుకుంది. కడప కార్పొరేషన్ పరిధిలో డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు శుక్రవారం రాష్ట్ర పట్టణాభివృద్ధిశాఖ ఆదేశాల మేరకు కడప మున్సిపల్ కమిషనర్ టెండరు ఉత్తర్వులను జారీ చేశారు. దీంతో టెండర్లలో పాల్గొనేందుకు గుత్తేదారులకు అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నెల 21 లోగా టెండరు ప్రక్రియ పూర్తవుతుంది. ఈ మేరకు కడప కమిషనర్ టెండరు నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. వైఎస్ హయాంలో కడప మేయర్‌గా రవీంద్రనాథ్‌రెడ్డి ఉన్నప్పుడు భూగర్భ డ్రైనేజిని ఏర్పాటు చేశారు. అయితే ఇష్టారాజ్యంగా పనులు చేపట్టడంతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా మేజర్ స్టార్మ్ వాటర్ డ్రైనేజి సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మొదటి ప్యాకేజిని ప్రస్తుతం టెండర్లు పిలిచారు. త్వరలో రెండో ప్యాకేజి టెండరు ఉత్తర్వును కూడా జారీ చేసేందుకు ఇంజనీరింగ్ విభాగం అధికారులు రంగం సిద్ధం చేశారు.

# అభివృద్ధిపథంలో ఎర్రగుంట్ల

## ఎంపీ అవినాష్‌రెడ్డి



ఎర్రగుంట్ల సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

ఎర్రగుంట్ల పట్టణంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసి చూపించా మని, పిహెచ్‌సి కేంద్రం, పశు వైద్యశాల భవనాలు పూర్తి చేసి ప్రజలకు అన్ని ఒకే చోట అందుబాటులోకి తెచ్చామని, త్వరలోనే ఎర్రగుంట్లకు ఎంపి నిధులతో డంపింగ్ యార్డ్ ప్రారంభిస్తామని, మరో కోటి రూపాయలతో డ్రైనేజీ పనులు నిర్వహిస్తామని కడప ఎంపీ అవినాష్‌రెడ్డి తెలిపారు. ముందుగా ఎర్ర గుంట్ల వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీసు నుండి కడప రోడ్డులోని మార్కెట్ యార్డ్ వరకు జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం సుధీర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి %ూ%. సుభాన్ భాష ఆధ్వర్యంలో ఎర్రగుంట్ల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆ తరువాత పిహెచ్‌సి, మున్సిపల్ భవనాలతో పాటు అక్కడే ఏర్పాటు చేసిన వైయస్సార్ కాంస్య విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రిగా పనిచేసిన ఆదినారాయణ రెడ్డి చేసి పన్నులు వసూలు చేయడం తప్ప ఏనాడైనా అభివృద్ధి చేసిన పాపాన పోలేదని, దేవగుడి కుటుంబం ఫ్యాక్షన్ ప్రోత్సహిస్తున్నారని, దమ్ముంటే తనపై ఈసారి జమ్మల మడుగు నియోజక వర్గంలో బిజెపి తరఫున పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమం లో ఎంపి అవినాష్ రెడ్డి తో పాటు కడప మేయర్ ఏం సురేష్ బాబు, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి సుభాన్ భాష, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ కార్యకర్త

# నాగరాజు దారుణ హత్య





పులివెందుల, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :

పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలం అంబకపల్లెలో బీసీవర్గం బెస్త కులానికి చెందిన చింతకాయల నాగరాజు (37) అనే వ్యక్తి అతని పొలం వద్దే దారుణహత్యకు గురయ్యారు. శుక్రవారం పొలం వద్దకు వెళ్లిన నాగరాజు ఎంతసేపటికీ ఇంటికి రాలేదు. చుట్టుపక్కల పొలాలకు చెందిన వారు నాగరాజు హత్యకు గురైన విషయాన్ని అతని తండ్రి సూర్యనారాయణకు తెలపడంతో తోటదగ్గరికి వెళ్లిచూడగా రక్తపు మడుగులో చనిపోయి ఉండడాన్ని గుర్తించారు. దీంతో వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇతనికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. విషయం పోలీసులకు తెలియడంతో హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి సూర్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. కొన్ని రోజుల కిందట సత్యసాయి జిల్లా ముదిగుబ్బలో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు పర్యటించిన నేపథ్యంలో అంబకపల్లెలో నాగరాజు టపాసులు పేల్చారన్నారు. దీంతో గ్రామానికి చెందిన వైకాపా నాయకులు కేశవ, క్రిష్ణ, చెండ్రాయుడు, గోపాల్, గంగన్న, ఆయన కుమారుడు సాయి, బాబు, క్రిష్టిపాటి గంగిరెడ్డిలు నాగరాజును చంపుతామని బెదిరించారన్నారు. వారు బెదిరించి నట్లుగానే నా కుమారుడిని హత్య చేసి ఉంటారని ఫిర్యాదు చేశారు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అర్బన్ సీఐ రాజు తెలిపారు. త్వరలోనే నిందితులను అదుపులోకి తీసుకుంటామని చెప్పారు.

**– ముమ్మాటికీ రాజకీయ హత్యే :** లింగాల మండలంలోని అంబకపల్లెలో శుక్రవారం బీసీ కులానికి చెందిన తెదేపా నాయకుడు నాగరాజు హత్య రాజకీయ హత్యేనని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. శుక్రవారం పులివెందుల ఏరియా ఆసుపత్రి వద్ద నాగరాజు మృత దేహాన్ని ఆయన సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నెలరోజుల క్రితం తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు పులివెందులలో పర్యటించి అంబకపల్లె మీదుగా ముదిగుబ్బకు వెళ్తున్న సమయంలో నాగరాజు అంబకపల్లెలో టపాసులు కాల్చాడన్నారు. దీంతో వైకాపా నాయకులు బాబురెడ్డి, క్రిష్టిపాటి గంగిరెడ్డిలు వారి అనుచరులతో కలిసి నాగ రాజును బెదిరించారన్నారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పీఏ రాఘవరెడ్డి అంబక పల్లెలో ఓ పది మందికి ఆఫీస్ ద్వారా జీతాలు చెల్లించి రౌడీమూకలను తయారు చేశాడన్నారు. ఊరిలో చిన్న చిన్న ఘర్షణలను ఆసరాగా తీసుకుని బాబురెడ్డి, గంగిరెడ్డిల సహకారంతోనే కేశవ, క్రిష్ణ, చెండ్రాయుడు తదితరులు హత్య చేశారన్నారు. ఇప్పటికైనా వైకాపా నాయకులు హత్య రాజకీయాలు మానుకోవాలని, ఇలా హత్యలు చేసి తెదేపా వారిని భయపెట్టలేరన్నారు. బీసీకి చెందిన వెనుకబడిన తరగతి వర్గానికి చెందిన వారిని హత్య చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇప్పటివరకు పులివెందుల ప్రశాంతంగా ఉండిందని, మళ్లీ ఫ్యాక్షన్‌గా మార్చడానికి వైకాపా నాయకులు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఇలాంటి హత్యా రాజకీయాలు మానుకుంటే బాగుంటుందని, లేకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. హత్య చేసిన నిందితులను పట్టుకుని మృతుడు నాగరాజు కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని ఆయన అన్నారు.

## ప్రత్యర్థిపై ఎదురు దాడి చేయడం చంద్రబాబు నైజం

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

రాష్ట్రంలో 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తాను చేసిన తప్పులను కప్పిపుచ్చే క్రమంలో ప్రత్యర్థులపై ఎదురు దాడి చేయడం ఆయన నైజం అని ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం చైర్పర్సన్ ఛాంబర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు చరిత్రలో అబద్ధాలు అవినీతి మోసం చేయడం తప్ప ప్రజలకు మంచి చేసిన దాఖలాలు లేవన్నారు. నిత్యం తాను తప్పులు చేస్తూ విద్యార్థులపై ఎదురుదాడికి దిగడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యని తెలిపారు ప్రజా సమస్యలను లేవనెత్తుతూ ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రతిపక్షం అధికారపక్షంపై వ్యక్తిగత దూషణలు తప్ప ప్రజా సమస్యలపై ఏ బహిరంగ సభలో మాట్లాడిన పరిస్థితి లేదన్నారు చంద్రబాబు మరియు లోకేష్ నిర్వహిస్తున్న బహిరంగ సభలలో ప్రజలకు ఏమి చేస్తామో రాష్ట్ర అభివృద్ధి పై ప్రసంగాలు లేకపోగా ప్రభుత్వంపై అరాచకం మీ అంతు చూస్తా ఇలాంటి దూషణలతోనే బహిరంగ సభలు నిర్వహించడం శోచనీయమన్నారు. ఎలాగైనా చివరి దశలో జగన్మోహన్ రెడ్డి పై విజయం సాధించి ముఖ్యమంత్రిగా అధికారం



చేపట్టడమే ధ్యేయంగా చంద్రబాబు తీరు ఉందన్నారు. కానీ రాబోయే ఎన్నికల లో ప్రజలు చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్తారని ఆయన పేర్కొన్నారు ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు పాల్గొన్నారు.

## పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

### పీస్ కమిటీ సభ్యుల సమావేశంలో కలెక్టర్ విజయ్‌రామరాజు



కడప సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

- కడప సర్వమతాలకు నిలయం
- ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకోవాలి

కడప నగరం కలెక్టరేట్ నందు ఏర్పాటుచేసిన అన్ని మతాల హిందూ, ముస్లిం, క్రైస్తవ పీస్ కమిటీ సభ్యుల సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ రామరాజు, మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, జాయింట్ కలెక్టర్, పోలీస్ ఉన్నత అధికారులు పాల్గొన్నారు. మొదట పీస్ కమిటీ సభ్యుల సలహాలు సూచనల తెలుసుకొని జిల్లా కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధన్ని ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని, రానున్న వినాయక చవితి పండుగలో మట్టి విగ్రహాలనే విక్రయించాలని, నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ అంతరాయం కలవకుండా చూసుకోని, ప్రజలకు అభ్యంతరం కలవకుండా సౌండ్ సిస్టంను పెట్టుకోవాలని పీస్ కమిటీ సభ్యులను సూచించారు. అదేవిధంగా నగరపాలక మున్సిపల్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు, పోలీసు అధికారులకు తగు సూచనలను తెలియజేశారు. క్రిస్మస్ అయినా, రంజాన్ అయినా, వినాయక చవితి అయినా వారి వారి సంప్రదాయాల ప్రకారంగా శాంతియుతంగా జరుపుకోవాలని మాట్లాడారు. వినాయకుని విగ్రహం పెట్టేందుకు పర్మిషన్ విషయంలో ఒకచోటనే తీసుకునేందుకు కృషి చేయాలని కమిటి సభ్యులు కలెక్టర్‌కు తెలియజేయగా అందుకు కలెక్టర్ స్పందించి చేయాలని అధికారులకు చెప్పారు. మట్టి విగ్రహాలు పెట్టుకున్న వారికి తక్కువ రుసుముతో పర్మిషన్ ఇస్తామని అన్నారు. కడప నగరం సర్వ మతాలకు నిలయమని అన్నారు. పండుగ సమయంలో వినాయకుని నిమజ్జనంకు వెళ్లే మార్గంలో లిక్కర్ షాపులు తెలవకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యులు కృపా కాలనీకి చెందిన న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పి.మహేష్ అన్ని మతాల క్రైస్తవ, హిందూ, ముస్లిం గురువులు పీస్ కమిటీ పెద్దలు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కడప టిడిపి ఇన్‌చార్జిగా మాధవిరెడ్డి



కడప సెప్టెంబర్ 08, ప్రభాతవార్త ప్రతినిధి:

కడప అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసులరెడ్డి సతీమణి మాధవిరెడ్డిని టిడిపి ఇన్‌చార్జ్‌గా నియమించారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె. అచ్చంనాయుడు శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. ఇప్పటి వరకు కడప ఇన్‌చార్జ్ అమీర్‌బాబు పనిచేశారు. కడప అసెంబ్లీ సీటు మహిళలకు ప్రకటించడంతో వచ్చే ఎన్నికల్లో టిడిపి తరుపున బరిలో దిగే అవకాశం ఉంది. పదిరోజులుగా మాజీ జెడ్పీ వైస్ చెర్మెన్ అలం ఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. చంద్రబాబు నాయుడు శ్రీనివాసులరెడ్డి వైపే మొగ్గు చూపారు. పది రోజులుగా ఆర్ శ్రీనివాసులరెడ్డితో పాటు మాధవిరెడ్డి కడప నగరంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అయితే కడప పార్లమెంట్ అభ్యర్థిగా శ్రీనివాసులరెడ్డిని ఇది వరకే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శ్రీనివాసులరెడ్డి ఆయన సతీమణి పోటీలో ఉంటారా, పార్లమెంట్‌కు ఇంకా ఎవరినైనా ఎంపిక చేస్తారా అన్నది వేచిచూడాలి. బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితేష్‌రెడ్డిని పార్లమెంట్‌కు పరిశీలిస్తున్నట్లు తెలిసింది.

## అవినీతికి పాల్పడ్డ నాయకుడికి అరదండాలు తప్పవు

### కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక అవినీతి స్కాంలో కోట్లాది రూపాయలు మోసం చేసిన నేపథ్యంలో ఎట్టకేలకు అతనిని జైలుకు పంపాల్సిందేనని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం రైల్వేకోడూరు మండలంలోని సమతానగర్ నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన విలేకరులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా 40 సంవత్సరాల ఇండస్ట్రీ నాయకుడు నిప్పులాంటి మనిషి అని, నిక్కచ్చిగా పని చేశానని కల్లిబొల్లి మాటలతో కాలయాపన చేసి ఎట్టకేలకు ఒక అవినీతి కేసులో 118 కోట్లు మోసం చేసిన సందర్భాన్ని ఎట్టకేలకు అవినీతిశాఖ అధికారులు కనిపెట్టారని, కేవలం మోసగారి మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన అన్నారు. చంద్రబాబునాయుడు తోక పార్టీలైన కమ్యూనిస్టులు, జనసేన, బిజెపిలు దీనిపై స్పందించాలని, ఇంతవరకు స్పందించక పోవడం అత్యంత దారుణమని కొరముట్ల అన్నారు. రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగుతున్నదని, కేవలం అవినీతిని అంతమొందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని, ప్రస్తుతం తెలుగుదేశంపార్టీ నాయకులు ప్రజలను రెచ్చగొట్టి కల్లిబొల్లి మాటలతో నారా చంద్రబాబునాయుడు కహానీలు చెబుతున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు కుమారుడు నారా లోకేష్ పాదయాత్రకు ప్రజలు హాజరు కావడంలేదని, కేవలం పెయిడ్ ఆర్టిస్టులను పిలిపించుకుని సభలను నిర్వహిస్తున్నారని అన్నారు. తండ్రీ కొడుకులు అవినీతి కేసులో తప్పక జైలుకు వెళ్లే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. ప్రజారంజకపాలనను ఎవరూ అడ్డుకో



లేరని అదేవిధంగా తప్పు చేసినవారు జైలుకెళ్లడం తప్పదని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, సుధాకర్‌రాజు, గునిశెట్టి రమేష్, బుడుగుంటపల్లె సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, ఉపసర్పంచ్ యజ్ఞం చంద్ర శేఖర్, బుజ్జి, సూరి, వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ఫిర్యాదును పక్కాగా పరిశీలిస్తున్నాం

### అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరిష పి.యస్

రాయచోటి సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



జిల్లాలో ఓటరు జాబితాకు సంబంధించి అందిన క్లయిమ్‌స అండ్ అబ్‌జెక్షన్ ్స పక్కాగా పరిశీలన చేస్తున్నామని, జిల్లా కలెక్టర్ గిరీషా పి.యస్ తెలిపారు. శుక్రవారం రాయచోటి లోని మిని వీడియో కాన్ఫరెన్ ్స హాలులో జిల్లా ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలన అంశంపై వివిద రాజకీయపార్టీల ప్రతినిదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా, ఇంటింటి పరిశీలన దాదాపు పూర్తి అయిందన్నారు. సదరు పరిశీలన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రాజకీయ పార్టిలకు అందజేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజక వర్గంలో రాజకీయ పార్టీలతో సమావేవాలు నిర్వహించడం జరిగింది. డెత్, షిఫ్టెడ్ రిపీడెడ్ ఓట్లను ఒకటికి రెండు సార్లు మరలా పరిశీలించడం జరిగిందన్నారు. సెప్టంబర్ 1 నుండి నేటి వరకు జిల్లా వ్యప్తంగా అన్ని నియోజక వర్గాల నుండి ఫామ్ 9లో 1403, ఫామ్ 10లో 3092, ఫామ్11లో 858, ఫామ్ 11ఏ లో 234, ఫామ్ 11బిలో 36 క్లయిమ్ ్స మరియు అబ్‌జెక్షన్‌స అందాయని వాటిని అన్నింటినీ జాగ్రత్తగా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎలక్షన్ కమీషషన్ అదేశాల మేరకు గతంలో డిలిట్ అయిన ఓటర్లను బియల్‌ఓలు పోలింగ్ స్టేషషన్ వారీగా పరిశీలించడం జరిగిందన్నారు. 2022 జనవరి 6వ తేదీ ప్రత్యేక ఓటరు జాబితా సంక్షిప్త ప్రచురణ నుండి నేటి వరకు 21 వేలు డెత్, 7వేలు షిఫ్ట్ రిపీడెడ్ అయి తొలగించిన ఓటర్లను పోలింగ్ స్టేషషన్ వారీగా అయా బియల్‌ఓలు పరిశీలించడం జరిగిందని ఇవన్నీ దాదాపు 99 శాతం కరెక్ట గా ఉన్నాయన్నారు.


ఉదయనిధి స్టాలిన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి 2లో

ఆత్మహత్యల నివారణ దినోత్సవంపై అవగాహన 2లో

వైభవంగా ముగిసిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు 4లో

నేడు జాతీయ లోక్ అదాలత్ 4లో

# మండలస్థాయిలో జగనన్నకు చెబుదాం ప్రారంభం




కడప సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా.. మండల స్థాయిలో "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. శుక్రవారం వేముల మండల ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ వి.విజయ్ రామరాజు తో పాటు.. జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, పులివెందుల ఆర్డీవో వెంకటేశ్వర్లు హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయ్యం మేరకు.. గ్రామ సీమలో తిష్టవేసిన సమస్యలను.. గ్రామ, మండల స్థాయిలో సంపూర్తి స్థాయిలో పరిష్కరించేదుకు.. అనువుగా మండల స్థాయి లో "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిం దన్నారు. అధికారులందరూ ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరి ష్కారం లభించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ.కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం మొత్తం వేముల మండలం చేరుకోవడం జరిగిందని ఈ ప్రాంత ప్రజలందరూ "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సచివాలయాలు వచ్చిన తర్వాత చాలావరకు ఆయా గ్రామాలలోనే సమస్యలు పరిష్కరించడం జరుగుతోందన్నారు. ప్రతి సచివా లయం పరిధిలో వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు రాసుకుని పరిష్కరించడం జరుగుతోందన్నారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు ఉన్నట్లయితే వెంటనే దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ పథకాల లబ్ది పొందాలన్నారు. జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీలకు తీసుకున్న చర్యలపై రిపోర్టు స్పష్టంగా క్లియర్‌గా ఉండాలని ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో వేముల మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పూడ్చి ప్రమాదాలు నివారించండి..

ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:



ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద గుంతలు పూడ్చి ప్రమాదాలు నివారించాలని సీపీఎం కార్యదర్శి సత్య నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాల యం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ ఎదురుగా తారు రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడి దాదాపు రెండు నెలలు కావస్తోందని అయినా ఆర్‌అండ్‌బీ డీఈ లక్షలు వేతనాలు తీసుకుంటూ వాటిని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. పర్సెంటేజీలపై చూపుతున్న శ్రద్ధ ఈ గుంతలు పూడ్చే దానిపై ఎందుకు చూపడం లేదన్నారు. ఇద్దరు మహిళలు స్కూటీపై వెళ్తూ ఆ గుంతలో నీళ్ల నిలిచి ఉండడం వలన కనపడక కింద పడడం జరిగిందన్నారు. ఆ తరువాత అక్కడ ఇనుప బారికేడ్లు ఏర్పాటు చేశారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు పెద్ద ప్రమాదాలు జరగకుండా గుంతలు పూడ్చాలని తెలిపారు. దీనిపై కలెక్టరుకు కూడా ఫిర్యాదు చేస్తామని అవసర మైతే ఆర్‌అండ్‌బీ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శేఖర్, లక్ష్మీదేవి, శీను, శివ తదితరులు పాల్గొన్నారు.

# బలిజల కోసం బలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:

ఏపీలో అధిక జనాభా కలిగిన కాపు, బలిజ, తెలగ, మరియు ఒంటరి కులస్థులలో భాగంగా గ్రేటర్ రాయలసీమలోని ఆరు ఉమ్మడి జిల్లాలు అయిన కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు, ప్రకాశం మరియు నెల్లూరు జిల్లాలో (10 నూతన జిల్లాలు) ఉన్న సుమారు 2.5 కోట్ల జనాభాలో దాదాపు 50లక్షల జనాభా కలిగిన బలిజ సామాజిక వర్గం అభివృద్ధి పరంగా ఆర్థిక పరంగా, విద్యాపరంగా, రాజకీయపరంగా వెనకబడిన బలిజ కులం, బలిజ ఉపకులాల సంక్షేమం కోసం బలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేసి అన్ని విధాలా ఆదు కోవాలని రాష్ట్ర అధ్యక్షులు కె.బి.రావు, కార్యదర్శి గాజుల సుబ్రమణ్యంలు తెలిపారు. సీఎం జగన్‌తో చర్చలు జరిపి తగిన నిర్ణయాలు తీసుకొని బలిజల కోసం బలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేసి అలాగే నిధులు మంజూరు చేసి బలిజ సామాజిక వర్గానికి న్యాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అనేక దశాబ్లా పాటు కుల ధ్రువీకరణ పత్రాలు కలిగి రిజర్వేషన్ పొందిన గాజుల బలిజ, పెరికబలిజ, ఈడిగ బలిజ, వారబలిజ కులస్థులకు తిరిగి రెవెన్యూ శాఖ ద్వారా కులధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాల్సిందిగా కోరారు.

# వేణుగోపాలస్వామి దేవస్థానంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:



కడప నగరం రాయచోటి రోడ్డు లోని ఊటుకూరు పెట్రోలు బంకు ఎదురుగా ఉన్న వేణుగోపాల స్వామి దేవాలయంలో గురువారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేక పూజలు అనం తరం 8 గంటలకు సర్వదర్శనం 10కి రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి కల్యాణం వైభవంగా ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో జరిగింది. స్వామి వారి కల్యాణం అనంతరం మంగళ హారతి తీర్థ ప్రసాదాల వినియోగం జరిగింది. అనంతరం 12 గంటలకు భక్తులకు పెద్దఎత్తున అన్నదానం జరిగింది. ఆలయ ధర్మకర్తలు డా.నాగన్న, డా.ఉపేంద్ర కుమార్, డా.జ్యోతి, నీరజల ఆధ్వర్యంలో నిర్వాహకులు జయశంకరయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

# భారత్ జూడో యాత్ర ప్రథమ వార్షికోత్సవం

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:



భారత్ జూడో యాత్ర ప్రథమ వార్షికోత్స వాన్ని కడపలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వ హించారు. జిల్లా కాంగెస్ కార్యా లయం ఇందిరా భవన్ వద్ద నుంచి ఎర్రముక్కపల్లి సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్ వరకు ర్యాలీ సాగింది. కాంగ్రెస్ జెండాలు, ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జూడో యాత్ర ప్రథమ వార్షికోత్స వాన్ని రాహుల్ గాంధీ 2022 సెప్టెంబరు 7న కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు నిర్వహించారని గుర్తు చేశారు. ఏపీలో కూడా కాంగ్రెస్ పార్టీని పూర్వ వైభవం వస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు సూత్రాల కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణుప్రీతంరెడ్డి, ప్రభాకర్, జకరయ్య, శ్రీరాములు, సత్తార్, సుమంత్, శ్యామల, మామిళ్ల బాబు, ప్రసాద్ గౌడ్, శర్మ పాల్గొన్నారు.

# రాహుల్ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

## – యూత్ కాంగ్రెస్ పోస్టర్లు ఆవిష్కరణ

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త



ప్రస్తుతం దేశంలో విద్వేషాలు రెచ్చగొట్టే బజారులో ప్రేమను పంచే దుకా ణాన్ని కాంగ్రెస్ పార్టీ ఓపెన్ చేయాలని రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ముద్రించిన పోస్టర్లను శుక్రవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బొజ్జా తిరుమలేష్, సుశీల్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బ్రిటీష్ పాలనను తలపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తిచూపేందుకు ప్రజలకు అండగా మాట్లాడేందుకు యూత్ కాంగ్రెస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో నాయకత్వ కార్యక్రమంలో చేరమని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ నాయకత్వాన భారత్ జోడో నాయకత్వ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షుడు వంశీయాదవ్, నాయకులు చక్రే, రాజా రవి ప్రకాష్, వేలంగని బోస్కో, కరుణాకర్, శ్రీధర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీఐ రాజాకు అభినందనలు తెలిపిన పస్తం అంజి

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:



కడప తాలూకా సీఐ రాజాను వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి బేడ బుడగ జంగం జిల్లా నాయకులు పస్తం అంజి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కడప తాలూకా పోలీసు స్టేషన్‌లో నూతన బాధ్యతలు స్వీకరించిన సీఐ రాజాను వైకాపా నేత అంజి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ, కె.లక్ష్మయ్య, యాసీన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఉదయనిధి స్టాలిన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:



సనాతనమైన ధర్మాన్ని, సంస్కృతిని అవమానిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన తమిళనాడు రాష్ట్ర మంత్రి ఉదయనిధి స్టాలిన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్, హిందూ చైతన్య వేదిక నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం కడప జిల్లా ఎస్పీని హిందూ చైతన్య వేదిక నీలకంఠారెడ్డి, బీజేపీ నేత లక్ష్మీ నారాయణరెడ్డి, ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ కార్యవాహ బల రామ కృష్ణ, వీహెచ్‌పీ రామ్‌మహేష్, బీవీపీ దిలీప్ జైన్ కలిసి వినతిపత్రం అందించారు. అంబేద్కర్ కూడలి నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో బీజేపీ నాయకులు బాలకృష్ణ యాదవ్, చలపతి, మునగా సతీష్, బొమ్మనా విజయ్, లక్ష్మణ్‌రావు, మధుసూదన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఏబీవీపీ మల్లికార్జున, స్వయం సేవకులు శ్రీనివాస్, కుళాయి, సాగర్‌రెడ్డి, మురళీ మోహన్‌రెడ్డి, కృష్ణసింగ్, ఉల్లి శ్రీనివాస్, జగదీష్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు హిందూ చైతన్య వేదిక కార్యకర్తలు, ఆర్యవైశ్య సంఘం పెద్దలు, వివిధ ధార్మిక సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

## బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం జీవీ సుబ్బారెడ్డి

బద్వేల్ అర్బన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:



విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అప్పుడే అన్ని విధాలా ముందుకు వెళ్తారని శ్రీకన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవీ సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం బద్వేలు మండల స్థాయి ఎస్‌జీఎఫ్ఐ క్రీడలను వారి చేతుల మీదుగా ప్రారంభించారు. క్రీడల్లో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, అథెలెటిక్స్ క్రీడలను మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల క్రీడాకారులు నాగేశ్వరరావు, బాలయ్య, మబాషా, కొండయ్య, మేరీ, ప్రశాంతితో పాటు పీడీలు పాల్గొన్నారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్న వయసు నుంచి కష్టపడి చదువుకోవాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలు నెరవేర్చుకోగలుగుతారన్నారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా ముందుకు రాణించా లన్నారు. అనంతరం బద్వేలు మండల స్థాయిలో నిర్వహించిన క్రీడల పోటీలలో గెలిచిన టీములకు బహుమతులను అందజేస్తామన్నారు.

# కేసీ సుబ్బారావును సత్కరించిన ఆర్యవైశ్యులు

బద్వేల్ అర్బన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:



యోగి వేమన యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితు లైన కొండపల్లి చిన్న సుబ్బారావును శుక్రవారం అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్ ఆవోపా మెంబర్ సీవీ నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం అడ్వకేట్ నాగేంద్రప్రసాద్ మాట్లా డుతూ ఆర్యవైశ్యుల్లో కొండపల్లి చిన్న సుబ్బారావును గుర్తించి వైవీయూలో కౌన్సిల్ మెంబర్‌గా నియమించడం ఆర్యవైశ్యులకు ఎంతో గర్వించదగ్గ విషయ మన్నారు. పేద ఆర్యవైశ్యులకు యోగివేమన యూనివర్శిటీలో అవకాశం కల్పించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు.

# కోగటంలో గడప గడపకు మన ప్రభుత్వం

కమలాపురం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కోగటం గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ ఫలాలు అందాయా లేదా అని ఆరా తీశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని అవి ఎంత మేరకు లబ్ధి పొందారో ప్రజలకు వివరించారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇళ్ల స్థలాలు ఇంకా ఎవరికైనా అర్హత ఉన్న వారు మిగిలి ఉంటే వారిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సికె.దిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి, మాజీ సర్పంచ్ కరుణ్‌రెడ్డి, వైసీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

**కడప కలెక్టర్ విజయరామరాజును మర్యాద పూర్వకంగా కలిసిన రాయలసీమ పోలీస్ కంప్లెంట్స్ అథారిటీ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, ప్రొద్దుటూరు టౌన్‌బ్యాంక్ అధ్యక్షులు వై. కుమార్.**

# ఆత్మహత్యల నివారణ దినోత్సవంపై అవగాహన

కడప సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



కడప కే ఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ సెక్సువల్, హెరాస్మెంట్, ఉమెన్ ప్రొటెక్షన్, ఉమెన్ ఎంపవర్మెంట్, జెండర్ ఈక్విటీ విభాగం వారి సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10 న ప్రపంచ ఆత్మ హత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా నేడు కళాశాలలో ప్రపంచ ఆత్మ హత్యల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ వైద్యసాల (రిమ్స్) ప్రముఖ సైక్రియాట్రిస్ట్ ఆచార్యులు డాక్టర్ ఆర్. వెంకట రాముడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమస్యలకు, బాధలకు, కష్టాలకు, ఆపద, అపజయాలకు, దీర్ఘకాలిక అనారోగ్య రుగ్మతలకు, డిప్రెషన్‌లకు ఆత్మహత్య పరిష్కారం కాదని, మానవుని జీవితం ఎంతో విలువైనదని, ఆశ, నమ్మకం, ఆశయాల సాధనకు జీవించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్, సమన్వయ కర్తలు డాక్టర్ జి రాధా (యాంటీ సెక్సువల్ హెరాస్మెంట్, ఉమెన్ ప్రొటెక్షన్ విభాగం) షర్మిల బాను (ఉమెన్ ఎంపవర్ మెంట్, జెండర్ ఈక్విటీ విభాగం), బోధన , బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేత్రదానం చేయండి... చూపును ప్రసాదించండి

ప్రొద్దుటూరు అర్బన్ సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



నేత్రదాన పక్ష ఉత్సవాలు సందర్భంగా ప్రొద్దుటూరు కంటి వైద్య అధికారి కెజే రఘురామి రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అనిబిసెంట్ మున్సిపల్ పాఠశాల విద్యార్థు లతో ఉదయం ర్యాలీ నిర్వహిం చిన అనంతరం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కడపజిల్లా అంధత్వం నివారణ సంఘం, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ సునీత, కంటి వైద్య అధికారులు లక్ష్మీ కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తేజ పాల్గొన్నారు.కంటి వైద్యాధికారి రఘురామ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో సుమారు 13 లక్షల మంది కంటిలోని నల్లపార అంధత్వంతో బాధ పడుతున్నారని, ఈ 13 లక్షలు కాకుండా ప్రతి సంవత్సరం దాదాపు 2 లక్షలు సంఖ్య పెరుగుతున్న సందర్భంగా కేవలం 60 వేల మందికి కేవలం నల్లగుడ్డు సమస్య వల్లే లభిస్తుం దని, దాని వలన చాలామంది పిల్లలు, మధ్య వయస్సు ఉన్నవారు అంధ త్వంతో బాధపడుతున్నరని తెలిపారు. మరణించిన తరువాత 6 గంటల లోపు మాత్రమే దానము చేయవలసి ఉంది కాబట్టి మరణానికి ముందు నేత్ర దానము చేస్తామని ప్రభుత్వ రంగ ఆసుపత్రుల్లో, నేత్రనిధి కేంద్రాల్లో, ఆరోగ్య కార్యకర్తలకు తెలియ చేసిన యెడల, వాళ్లే మన ఇంటి దగ్గరికి వచ్చి నేత్రం లను తీసుకువెళ్లి భద్రత కల్పించి అప్పటికే నమోదు చేసుకొని వరుసలో ఉన్న వారికి ఆపరేషన్ చేసి అమరుస్తారని తెలిపారు. తరువాత నిన్న మున్సిపల్ పాఠశాల పిల్లలకు నేత్రదానం అవగాహన మీద పెట్టిన పరీక్షలలో బాగా రాసిన వారికి ఒకటి, రెండు, మూడు బహుమతులు పరీక్ష రాసిన వారు అందరికీ డాక్టర్ సునీత పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో కంటి వైద్య అధికారి తేజ, అర్బన్ హెల్త్ సెంటర్ సుబ్బారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, హెడ్మాస్టర్, విద్యార్థులు పాల్గొన్నారు. మధ్యాహ్నం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజీలో నేత్రదానం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్వో శివ ప్రసాద రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ శారద భవానీ, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి వెంకటేశ్వర్లు, తేజ, సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# శివాలయంలో వైభవంగా అష్టలక్ష్మి వ్రతం

ప్రొద్దుటూరు అర్బన్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



శ్రావణమాస చివరి శుక్రవారం సందర్భంగా పట్టణ నడిబొడ్డున ఉన్న శివా లయములో ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురాం రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా అష్టలక్ష్మి వ్రతం జరిగింది. ఉదయం 9 గంటలకు అష్టలక్ష్మీవ్రతం 108 ముత్తైదులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తమిద్ద రఘు రాంరెడ్డి మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో లక్ష్మీదేవి సిరిసంపదల దేవత అని వివిధ భాగ్యాల అధిష్ఠాన దేవతగా భావిస్తామని దేవాలయాలలో అష్టలక్ష్మిలను ఒకేసారి అర్చించడం మహాభాగ్య మన్నారు. ఈ వ్రతం చేసు కోవడం వల్ల ధైర్యము, అదృష్టము సంతానము, ఆయుస్సు విజయము లభిస్తాయని వివరించారు. కార్యనిర్వాణాధికారి శంకర్ బాలాజీ, ఆలయ అర్చకులు, భక్తులుపాల్గొన్నారు.

# గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

దువ్వూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:

గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం గుడిపాడు సెక్టార్ సూపర్‌వైజర్ సౌజన్య అన్నారు. మండల పరిధిలోని మనేరాంపల్లె గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్స వాల కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులు, బాలింతలు, వారు తినే ఆహారంపై వారి ఆరోగ్యం ఆధారపడి ఉంటుందన్నారు. ఆహారంలో కార్బోహైడల్స్, ప్రొటీన్, సైబర్ సూక్ష్మపోషకాలుండే విధంగా చూసుకోవాలన్నారు. సెప్టెంబరు 1 నుంచి 30 వరకు ఈ కార్యక్రమాలు జరుపుతామని అందులో భాగంగానే మదిరేపల్లెలో జరిపామన్నారు. పోషకాహారం, సంపన్నమైన భారతదేశం, విద్యావంతులైన భారతదేశం, సాధికారత కలిగిన భారతదేశం అంతటా పౌష్టికాహారంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నూతనంగా అందిస్తున్న బియ్యం, కందిపప్పు, నూనె, గుడ్లు, పాలు వంటి పదార్థాలను గర్భవతులకు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది తులసి, సరోజా, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ వైద్యులను ఆదుకుంటాం..

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:

ఏపీలో ఉన్న ఫిజియోథెరపీ వైద్యులను అన్ని విధాలా ఆదుకుంటామని అదే విధంగా రాష్ట్రంలో ప్రత్యేక ఫిజియోథెరపీ కౌన్సిల్ ఏర్పాటు చేయడానికి పాటుపడతామని కడప నగర మేయర్ సురేష్‌బాబు అన్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులతో పాటు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్స వం సందర్భంగా శుక్రవారం కడప వైసీపీ జిల్లా వైద్య విభాగం, ఏపీ ఫిజికల్ తెర పిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైద్య విభాగం జిల్లా అధ్యక్షులు డా.శివానాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాథమిక వైద్య కేంద్రంలో విలేజ్ హెల్త్ క్లినిక్, ఏరియా జిల్లా ఆసుపత్రిలలో ఫిజియోథెరపీ వైద్యులను నియమించాలని కోరారు. ఇప్పటికే వేల సంఖ్యలో ఫిజియోథెరపీ వైద్యులు సరైన ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారు. కనుక మొదటి ప్రాధాన్యతగా వారిని గుర్తించి ఉద్యోగాలు ఇవ్వాలని ఫిజియోథెరపీ వైద్యుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్య క్రమంలో నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, వైద్య విభాగం, నగర అధ్యక్షులు డా. సతీష్‌రెడ్డి, డా.ఇర్ఫాన్, డా.రేణుక, డా.శివ శంకర్, డా.పెంచలయ్య, డా.మధు, డా.వంశీ, శేఖర్, వెంకటేష్, సింధు, సావిత్రి, జగన్, రాథోడ్, కృష్ణా నాయక్ పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న అమ్మఒడి నిధులు విడుదల చేయాలి

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలు, మరుగుదొడ్ల నిర్వహణ కోసం పెండింగ్‌లో ఉన్న అమ్మఒడి డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ వెంకట కృష్ణారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న అమ్మఒడి డబ్బులు పాఠశాలలు జూనియర్ కళాశాలలకు ప్రతి ఏటా తల్లుల ఖాతాలో విడుదల చేస్తున్నారని ఇలా 4 సంవత్సరాలు విడుదల చేయడం జరిగిందని కానీ పాఠశాలలు, జూనియర్ కళాశాలల మరుగుదొడ్ల నిర్వహణ నిధి కోసం రూ.2వేలు రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపు చేసి రూ.15వేలు వేయాల్సి ఉండగా రూ.13వేలు వేస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు రూ.2వేలు మరుగుదొడ్ల నిర్వహణ కోసం, మెటీరియల్ ఇస్తూ ఖర్చు చేస్తున్నారని కానీ ప్రైవేటు జూనియర్ కళాశాలలకు మాత్రం 4 సంవత్సరాల నుంచి ఒక్కో విద్యార్థికి రూ.8 వేలు చొప్పున ఇవ్వాల్సి ఉండగా రూపాయి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇపనపటికైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు.

# దోమలతోనే పలు రోగాలు

## జిల్లా మలేరియా అధికారిణి మనోరమ

ఖాజీపేట సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కొత్తపేట సచివాలయంలోని కొత్తపేట గ్రామంలో దోమల ద్వారా జబ్బులు వస్తాయని అందువలన గ్రామం లోని ప్రజలు అందరు వ్యక్తిగత, పరిసరాల శుభ్రతను పాటించాలని జిల్లా మలేరియా అధికారి మనోరమ, జిల్లా ఎపిడమాలజిస్ట్ ఖాజా మొహిద్దీన్ పేర్కొన్నారు. జిల్లా అధికారులు శుక్రవారం కొత్తపేట గ్రామాన్ని సందర్శించి గ్రామం లోని వీధులను పరిశీలించి వైద్య సిబ్బందికి, సచివాలయం సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వీధులలో కొన్ని చోట్ల ఎరువు దిబ్బలు ఉన్నట్లు వారు తెలిపారు. గ్రామంలో జ్వరాలు ఉన్నవారికి రక్తపునమూనాలు తీసి రిమ్స్ మెడికల్ కాలేజీకి పంపినట్లు వారు తెలిపారు. ఇంకా కొన్ని రక్తం నమూనాలు తీసి ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపి పరీక్షలు చేసి ఏ రకమైన జబ్బు ఉన్న కూడ వెంటనే చికిత్స ప్రారంభించాలని సిబ్బందికి వారు తెలియజేశారు. గ్రామంలో లార్వా లు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామని, ఎవరికి వారు ఇండ్లలో వారానికి ఒకసారి అన్ని సామానులు, వస్తువులు శుభ్రం చేసుకోవాలని వారు తెలిపారు. ప్రతి శుక్రవారం, ఫ్రైడే డ్రైడే కార్యక్రమం పాటించాలని వారు ప్రజలకు తెలిపారు. దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, జేఇ, చికెన్ గున్య లాంటి వ్యాధులు వస్తాయని వారు తెలియజేశారు. ఎవరికైనా జ్వరాలు ఉన్నట్లు అయితే వెంటనే డాక్టర్ వైఎస్ ఆర్, హెల్త్ క్లినిక్ లో చికిత్స పొందాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూషణం, సూపర్ వైజర్ శోభన్ బాబు, ల్యాబ్ టెక్నీషియన్ దుర్గా ప్రసాద్, యంఎల్ హెచ్ పి శిరీషా, ఏఎన్ఎంలులు, ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డుకు మరమ్మతు

## వార్తకు స్పందన



ఖాజీపేట సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

డ్రైనేజీ వ్యవస్థ లేక టీచర్స్ కాలనీ వాసుల ఇబ్బందులు అని సెప్టెంబర్ ఆరో తేదీన 'వార్త'లో ప్రచురమైన కథనం పాఠకులకు విదితమే. టీచర్స్‌కాలనీ వాసులు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని 'వార్త'లో వచ్చిన కథనానికి త్వరితగతిన స్పందించిన వైసిపి రాష్ట్ర ఏపీ ఐఐసీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి వెంటనే తగు చర్యలు తీసుకొని కాలనీవాసుల ఆవేదన తీర్చారు. దీనిపై స్పందించిన కాలనీవాసులు గంగాధర్ రెడ్డికి, మండల అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సాంప్రదాయక ఆధునికులు వానవిల్ కె. రవి

## లక్నో జాతీయ సదస్సులో ఆచార్య ఈశ్వర్‌రెడ్డి

వైవీయూ సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



సంప్రదాయ కవిత్వంలోని మేలిమిని స్వీకరించి ఆధునిక మానవ జీవితానికి అవసరమైన సందేశాన్ని అందించిన సాంప్రదాయిక ఆధునికులు వానవిల్లు కె.రవి అని యోగి వేమన విశ్వ విద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు ఎన్ ఈశ్వర రెడ్డి అన్నారు. "వానవిల్ కె.రవి రచనల్లో న్యాయ, కవిత్వ విలువలు "అనే అంశంపై ఉత్తర ప్రదేశ్ లక్నోలోని అమిటీ విశ్వవిద్యాలయంలో ఈరోజు జరిగిన జాతీయ సదస్సు ప్రారంభ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆచార్య ఎన్ ఈశ్వర రెడ్డి మాట్లాడుతూ రవి కవిత్వంలో ప్రాంతీయ అస్తిత్వం, దేశభక్తి , విశ్వ మానవ కళ్యాణం అనే గుణాలు మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. న్యాయవాదిగా తనకు లభించిన అనుభవాన్ని రచనల్లోకి తెచ్చారన్నారు. సౌండ్ ఆఫ్ సైలెన్స్, కుయిలీ , వెర్సెస్ ఆఫ్ విస్డం,ప్రహ్లాద్, ఎ స్పార్క్ - ఎ పెటల్ , లా-లాజిక్ - అండ్ లిబర్టీ వంటి రచలనలను తమిత ఆంగ్ల భాషల్లో రచించి ప్రముఖ తమిళకవి సుబ్రమణ్య భారతి దారిలో నడుస్తున్నారని తెలిపారు. వాస్తవ పరిస్థితులకు కవిత్వ రచనలో న్యాయ సూత్రాలను మేళవించి రాయడం వల్ల, అవి సామాన్య ప్రజలను కూడా ఎంతగానో చైతన్య పరుస్తాయని విశద పరిచారు. కార్యక్రమంలో అమిటీ విశ్వవిద్యాలయ ప్రోచాన్సిలర్ డా.అనిల్ కుమార్, రాజ స్థాన్ సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు లక్ష్మి అయ్యర్, అలహాబాద్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి కవల్ జీత్ సింగ్ రాఖ, ప్రముఖ న్యాయవాది,రచయిత వానవిల్ కె.రవి,అజ్మీర్ డీఏవి కళాశాల ప్రిన్సిపాల్ డా.లక్ష్మీ కాంత్ పాల్గొన్నారు.

# 11 నుంచి తరగతులు ప్రారంభం

వైవీయూ సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

కడపలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ మరియు కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌లో ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ విద్యార్థుల అకడమిక్ సెషన్లు ఈ నెల 11వ తేదీ సోమవారం నుండి ప్రారంభమవుతాయని యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఈ.సీ.సురేంద్రనాథ్ రెడ్డి తెలిపారు.కాబట్టి అకడమిక్ టైమింగ్స్ ప్రకారం 11వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావాలని సిబ్బంది అందరికీ తెలియజేశారు.

# ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం ఐలరాజుపల్లి గ్రామానికి చెందిన వంకన శ్రీకాంత్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చేయి దెబ్బతిని ఆపరేషన్ కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతుండడంతో ముక్కా రూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డి చేతులమీదుగా రూ.లక్ష చెక్కును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. నియోజకవర్గంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతూ ఎంతో మందికి ఆదర్శంగా నిలిచి సమాజంలో ఎపేదలకు నేనున్నానంటూ ఆదుకుంటూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరవ శ్రీధర్, వేణుగోపాల్‌రెడ్డి, జయ దుర్గారెడ్డి పాల్గొన్నారు.

## వర్క్ ఫ్రమ్ హోమ్

మా కంపెనీకి ఇంటి నుండి పని చేయడానికి వ్యక్తులు కావాలి వయస్సు 18 సం॥లు పైబడి వారు అర్హులు. అన్ని శిక్షణలు అందించబడతాయి. ఇంటర్నెట్‌తో కూడిన ల్యాప్ టాప్, లేదా స్మార్ట్ ఫోన్ కలిగి ఉండాలి. నెల వారి వేతనం 15 నుండి 30 వేల వరకు సంపాదించవచ్చు ఆసక్తి గల వారు ఈ నెంబర్‌కు వాట్సాప్ చేయండి. ఉద్యోగులు, గృహిణిలు, నిరుద్యోగులు, విద్యార్థులు ఇన్సూరెన్స్ ఏజెంట్లు డబ్బు సంపాదించాలనే కోరిక ఉన్న వారు ఎవరైనా పార్ట్ టైమ్ మరియు ఫుల్‌టైమ్ బిజినెస్ సెల్ నెంబర్ 7675903137

# మద్యం కేసుల్లో వైసిపి వాలంటీర్లు

## జనసేన నాయకులు రాందాస్‌చౌదరి



**మదనపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

కర్నాటక రాష్ట్రం నుంచి అక్రమంగా మద్యం సరఫరా చేస్తే వైసిపి వాలంటీర్లు సెబ్ పోలీసులకు పట్టుబడ్డారని జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి తెలిపారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వాలంటీర్ల ముసుగులో అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్నవారు తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను విమర్శించడం ఎంతవరకు సభబు అన్నారు. జూలై 12 వాలంటీర్ల సంఘం నాయకులు పవన్‌కళ్యాణ్‌ను విమర్శించి అక్రమ సారా కేసుల్లో పట్టుబడడం సిగ్గుచేటు అన్నారు. వాలంటీర్ వ్యవస్థతో ప్రజాధనాన్ని ప్రభుత్వం లూటి చేస్తొందన్నారు. వాలంటీర్లు ఎన్నో అఘాయిత్యాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యేలు, మంత్రులు వెనకేసుకురావడం సిగ్గుచేటుగా ఉందన్నారు. ప్రభుత్వం సొమ్ము తీసుకొని అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వాలంటీర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జంగాల శివరామ్, గ్రానైట్‌బాబు, అర్జున, చంద్రశేఖర్, లవన్న, నవాజ్, నాగవేణి, రమణ, నారాయణస్వామి, ఆదినారాయణలు పాల్గొన్నారు.

# గడప గడప కార్యక్రమంతో సమస్యల పరిష్కారం

## మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి




**మదనపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

గడప గడప కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రజాసమస్యలు పరిష్కారం అవుతున్నాయని మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా వెంకటాచలపతి తెలిపారు. గత నాలుగు రోజులుగా బసినికొండ సచివాలయం 11వ వార్డులో ఆయన కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులతో కలసి గడప గడప కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్ళడంవల్ల ప్రజాసమస్యలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి నవరత్న పథకాలు అర్హులైన వారందరికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అర్హులుగా ఉండి పథకాలు అందని వారు మళ్లీ ధరఖాస్తు చేసుకుంటే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల ఆధ్వర్యంలో వార్డులో ప్రజాసమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

# వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి

## ఎస్ఐ చంద్రశేఖర్

**రామసముద్రం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**



రామసముద్రం మండలంలో నిర్వహించబోయే వినాయకచవితి పండుగను సాంప్రదాయ పద్ధతిలో భక్తిభావంతో నిర్వహించుకోవాలని ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండగ సందర్భంగా ఏర్పాటు చేయబోచే మండపాల నిర్వహణకు సంబందించి ఊరేగింపులపై సూచనలు, సలహాలు ఇచ్చారు. నిర్వాహకులు మండపం ఏర్పాటుకు ముందుగా పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. మండపం ఏర్పాటు చేసే స్థలాన్ని ముందుగా పోలీసు, రెవెన్యూ అధికారులు సందర్శించి అనుమతులు మంజూరు చేస్తారన్నారు. మండపాల ఏర్పాటులో డిజే లాంటి ప్రదర్శనలు నిషేదమని, నిర్వాహకులు తప్పనిసరిగా తమశాఖ నుంచి మైక్ పర్మిషన్ తీసుకోవాలని, నిమజ్జనం కూడా ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు చేపట్టాలన్నారు. మండపాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగినా నిర్వాహకులపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 104 సేవలను సద్వినియోగం చేసుకోండి



**రామసముద్రం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

మండలంలోని పెద్దకురపల్లె పంచాయితీ తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో ప్రజల ఇంటివద్దకే వైద్యసేవలు నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేదల వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టారని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు 104 సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సునీతకుమారి, సూపర్‌వైజర్లు తెలిపారు. ఇందులో భాగంగానే ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి వచ్చి దీర్ఘకాలిక వ్యాధులకు మందులు ఉచితంగా సరఫరా చేస్తున్నారు. జ్వరం, దగ్గు, కీళ్ళ నొప్పులు, నరాల బలహీనత, వంటి లక్షణాలు కలిగిన వారికి ఉచితంగా వైద్యం అందజేశారను. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి.ఉమాదేవది, ఏఎన్ఎం గీతరాణి, ఫైలెట్ జానకిరామ్, నాగరాజు, ఆశావర్కర్స్, లక్ష్మిదేవి, భానుప్రియ, గౌతమి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా బోయకొండ గంగమ్మ అభిషేకపూజలు

**మదనపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**



పట్టణంలోని అనపగుట్ట సమీపాన శ్రీవారినగర్‌లో వెలసియున్న శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంలో అమ్మవారికి అభిషేక పూజలు వైభవంగా జరిగాయి. శ్రావణశుక్రవారం సందర్భంగా అమ్మవారికి ఆ ప్రాంతవాసులు భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి మొక్కులు తీర్చుకొన్నారు. పూజల్లో పాల్గొన్న భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఏడాది క్రితం ఈ ప్రాంతంలో ప్రతిష్టించిన అమ్మవారికి ప్రతిరోజూ పూజలు నిర్వహిస్తున్నారు.

# పల్లెబాటలో రోడ్లు ప్రారంభోత్సవాలు



**కురబలకోట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

పల్లెబాటలో రోడ్లును ప్రారంభించారు. శుక్రవారం మండలంలోని ఎర్రబల్లి పంచాయితీలో పల్లెబాట కార్యక్రమాన్ని మండల ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగన్నగారిపల్లెకు రూ.1.17కోట్లుతో వేసిన తారురోడ్లు, రూ.77లక్షలతో బలకావారిపల్లెకు వేసిన తారురోడ్లు, చెన్నామర్రికు రూ.66లక్షలతో వేసిన రోడ్లును, వెల్‌నెస్ సెంటర్‌ను ప్రజాప్రతినిధులు ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి, ఎర్రబల్లి సర్పంచ్ నాగరత్న ఈశ్వర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా చెన్నామర్రి, బలకావారిపల్లె, కంటేవారిపల్లె, బాపనపల్లె, సింగన్నగారిపల్లె, ఎర్రబల్లి గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం నుంచి అందిన పథకాలను గురించి ప్రజలతో ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, ఎంపిటిసిలు, అధికారులు దిలీఫ్‌కుమార్, శ్రీధర్, వెంకటరెడ్డి, నీరజ, వెంకటేష్, సుగుణ, ఈశ్వర్‌రెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగులు తస్మాత్‌జాగ్రత్త

## ఎంఈఓ ద్వారకనాథ్

**కురబలకోట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**


GOVERNMENT OF ANDHRA PRADESH
EDUCATION DEPARTMENT
IDENTITY CARD E.ID No.1155263
Name : B.ANJANEYULU NAIK
Designation : T G T (Telugu)
Office : AP MODAL SCHOOL
KURABALAKOTA
KURABALAKOTA MANDAL
ANNAMAYYA DIST
Signature of Employee
MANDAL EDUCATIONAL OFFICER
KURABALAKOATA

ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగుల వద్ద డబ్బులు వసూలు చేసుకొని ఊడాయిస్తున్న నకిలి ఉద్యోగి బి.అంజినేయులునాయక్ పట్ల నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలని కురబలకోట ఎంఈఓ ద్వారకనాథ్ హెచ్చరించారు. బి.అంజినేయుల నాయక్ టిజిటి తెలుగు ఉపాధ్యాయునిగా ఏపి మోడల్‌స్కూల్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు నకిలీ గుర్తింపుకార్డును తయారు చేసుకొన్నాడన్నారు. కురబలకోట మండలం అన్నమయ్యజిల్లా అనే పేరుతో నకిలి గుర్తింపుకార్డు సృష్టించి మండల విద్యాధికారి సంతకాన్ని పోర్జరీ చేసి గుర్తింపుకార్డు పొందాడు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తూ ఉడాయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు ఎంఈఓ తెలిపారు. ఆంజినేయులునాయక్ ఏపి మోడల్‌స్కూల్‌కు చెందిన వాడు కాదని ఆయన ధృవీకరించారు. ఇతని సమాచారం తెలిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# సమస్యలు పరిష్కరించనప్పుడు మండల సమావేశం ఎందుకు?

## అధికారులపై మండిపడిన ప్రజాప్రతినిధులు



**పెద్దమండ్యం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

ప్రజాసమస్యలు పరిష్కరించనప్పుడు ఈమండలసర్వసభ్య సమావేశాలు ఎందుకని సర్పంచులు.ఎంపిటీసీలు అదికారులపైమండిపడ్డారు. శుక్రవారం మండల సర్వ సమావేశం వాడివేడిగా రసాభసాగా సాగింది.హౌసింగ్, అగ్రికల్చర్, సంవత్సరాల తరబడిప్రతి మీటింగుల్లో సమస్యలుగురించి చెప్పిపరిష్కరించమని కోరినాపరి ష్కారంలేదని సర్పంచ్‌బాషా,విశ్వనాథ,ఎంపిటీసి జయరాంలు అధికారులపై విరుచుకుపడ్డారు.దీంతోసమావేశం దద్దరిల్లింది.చెప్పినపనులు చేయలేదని నిన్న జరిగినపల్లెబాట కార్యక్రమంలో ప్రజలుమమ్మల్ని నిలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రెవెనూ ్యఅధికారులు హౌసింగ్ పట్టాలును లాటరీద్వారా పంపిణీ చేసివా రికిస్థలం చూపించకుంటే ఎక్కడ ఇంటినిర్మాణం చేపట్టాలో తెలియడంలేదని అన్నారు.కలిచెర్లకుహౌసింగ్‌లో 15ంఇండ్లకు ప్రతిపాదనలుపెడితే 40ఇండ్లుమాత్రమే మంజూరయ్యాయని సర్పంచ్ విశ్వనాథఆవేదనవ్యక్తంచేశారు.చెక్‌డ్యాంలు చేయాలంటే మెటీరియల్ ధరలుపెరిగాయని వాటిపనులుచేసినా నష్టాలువస్తూ అప్పులుపాలౌతున్నామని పర్సెంటేజీలతో సతమతమౌతున్నామనిపనులు చేయలేమని సర్పంచ్ కంటివిశ్వనాథరెడ్డిన్నారు.ప్రతిఒక్కశాఖలో సమస్యలుఉన్నాయని సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని ఎంపిపిపూర్ణచంద్రికాఅధికారులను కోరారు. సమస్యలకు పరిష్కారం చూపకుంటే ప్రజల్లో తిరగలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు,ప్రజాప్రతినిదులు,ఎంపిడివోశ్రీధర్ జడ్పీటీసి పీరమ్మ,కార్యదర్శులు,సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్య సహకార సంఘాల ద్వారా నిరుద్యోగ నిర్మూళన

## అద్యక్షులు మిరప్పల్లె వెంకటరమణ

**గోపవరం,సెప్టంబర్ 8 ప్రభాతవార్త;**



మత్స్య సహకార సంఘాల ద్వారా నిరుద్యోగ నిర్మూళన జరుగుతుందని జిల్లా మత్స్య సహకార సంఘం అద్యక్షులు మిరప్పల్లె వెంకటరమణ అన్నారు. మత్స్య సహకార సంఘం కేంద్రంలో ఆ సంఘపు ఆద్యక్షుల ప్రత్యేక సమావేశం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడు తూ ఇప్పటికే జిల్లాలో అనేక మంది మత్స్యసహకార సంఘం సభ్యులున్నారన్నారు.వారికి అవసరమైన చేయూతను అందించేందుకు ఎప్పటికప్పుడు తగిన ఏర్పాట్లు చేస్తూన్నామన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా జిల్లా ఉప మత్స్య సంచాలకులు కెవిఎస్ నాగలిం గాచార్యులు,ఏడి కిరణ్‌కుమార్.బి,మతం ఎప్‌డిఓ మద్దిలేటి,ల ఆద్యర్యంలో కార్యక్రమం జరిగింది.

# రాజంపేట బిజెపి నేతలకు పురంధరేశ్వరి ప్రమోషన్

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త**



భారతీయ జనతాపార్టీలో పనిచేసే నేతలకు అధిష్టానం అందలం ఎక్కించింది. అంకిత భావంతో పార్టీ కోసం పనిచేసిన వారికి పార్టీ పదవులను కట్టబెట్టింది. తద్వారా వారికి మరింత బాధ్యతలను పెంచింది. ఎన్నికల ముందు రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి తీసుకున్న ఈ నిర్ణయంతో అన్నమయ్య, నంద్యాల జిల్లాల్లో పార్టీ సారథ్య బాధ్యతలను సాయిలోకేష్, పోతుగుంట రమేష్‌నాయుడులకు అప్పగించారు. సాయిలోకేష్ ప్రస్తుతం రాష్ట్ర కమిటీలో ఉన్నారు. పార్లమెంట్ టిక్కెట్ కోసం ఆశిస్తూ పార్టీలో పనిచేస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్నారు. తాజాగా అధికారికంగానే పార్టీ జిల్లా అధ్యక్షునిగా సాయిలోకేష్‌ను నియమిస్తూ పురంధరేశ్వరి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా ఇన్‌ఛార్జిగా పార్టీని సమన్వయం చేస్తూ కార్యకలాపాలు సాగించే బాధ్యతను అనంతపురంకు చెందిన పార్టీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.చంద్రమౌళిని నియమించారు. ఇకపోతే నంద్యాల పార్లమెంట్ ఇన్‌ఛార్జిగా గత కొంతకాలంగా పనిచేస్తున్న రాజంపేట అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడుకు మరోసారి అదే బాధ్యతలను అప్పగిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. తమకు జిల్లా అధ్యక్షునిగా, జిల్లా ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించినందుకు సాయిలోకేష్, రమేష్‌నాయుడులు పురంధరేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. తమపై పార్టీ అధిష్టానం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తామని, వారిద్దరు పేర్కొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి ఒక్కరికి ఆరోగ్యరక్ష

## - ఎంపీడీవో సురేంద్రనాథ్



**తంబళ్లపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతి ఒక్కరికి ఆరోగ్య రక్షగా నిలవడం ఖాయమని ఎంపీడీవో సురేంద్రనాథ్ తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో మెడికల్ ఆఫీసర్ అనుపమ, ఎంఈవో త్యాగరాజుల ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వైద్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ నుంచి ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసీల్దార్ శ్రీనివాసులు రెండు టీములుగా ప్రారంభమయ్యే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మండలంలోని సచివాలయాలు పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో జరుగుతుందని ఇందుకు సంబంధించిన కార్యక్రమాల షెడ్యూలు విడుదల చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ఉప కేంద్రంలో పరిధిలోని మారుమూల గ్రామాల్లో ప్రతి గడపలో వైద్య సిబ్బంది ప్రజల ఆరోగ్య స్థితిపై కూలంకషంగా అధ్యయనం చేయాలన్నారు. ప్రతి వ్యక్తికి గదల ఆరోగ్య సమస్యలను గుర్తించి సచివాలయ పరిధిలో వారికి అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అక్కడికక్కడే మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ ఆరోగ్య ఉప కేంద్రంలో నలుగురు స్పెషలిస్టు వైద్యాధికారుల వైద్యం, మందులు, మాత్రలు పంపిణీ జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రజలకు ఆరోగ్య సూత్రాలు, పారిశుద్ధ్యం, రక్షిత తాగునీరుపై అవగాహన చేయడం జరుగుతుందన్నారు. ఈ బృహత్ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు హాజరవుతారని కానీ వైద్య సిబ్బంది కచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండలంలోని ఏఎన్ఎంలు, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## - వార్త ప్రభావం

# ఎట్టకేలకు ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు



**కలికిరి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని చదివేవాండ్లపల్లె ప్రభుత్వ హైస్కూలు ముందు ప్రమాదానికి పొంచి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎట్టకేలకు ట్రాన్స్‌కో ఏఈ ముజీబర్ అహ్మద్ ఆధ్వర్యంలో ట్రాన్స్‌కో సిబ్బంది కంచె ఏర్పాటు చేశారు. ఇటీవల వార్తా పత్రికలో అక్కడ ఆదమరిస్తే అంతే సంగతులు అన్న శీర్షికన వార్త ప్రచురితం కావడంతో రాష్ట్ర అధికారులు స్పందించి విద్యార్థులు ప్రమాదానికి గురి కాకుండా చర్యలు చేపట్టడంతో స్థానికులు, ఉపాధ్యాయులు సైతం సంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణాలు నిలిచిపోవడంతో విద్యార్థినిలు బహిర్భూమికి వెళ్లడానికి ఇబ్బందులు పడేవారు. ఆ పనులు కూడా ప్రధానోపాధ్యాయుడు సంపత్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభమయ్యాయి. అదే విధంగా పాఠశాల ఆవరణలో పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. దీంతో పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చిమొక్కలు తొలగించడంతో పాఠశాల ఆవరణలో పాముల బెడద తొలగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సంపత్ మాట్లాడుతూ పాఠశాలకు నాడు నేడు కింద మంజూరైన పనులు కూడా వేగవంతం చేసి పాఠశాల అభివృద్ధి మరింత వేగవంతం చేస్తామన్నారు.

# శ్రావణశనివారానికి ముస్తాబైన గెవితిమ్మరాయస్వామి

## కమిటీ ఛైర్మెన్ రఘుపతిరెడ్డి



**రామసముద్రం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

రామసముద్రం మండలంలోని ప్రత్యేకంగా వెలసియున్న గెవితిమ్మరాయ ఆలయం శ్రావణమాసం నాల్గవ శనివారం సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మెన్ రఘుపతిరెడ్డిచే ప్రత్యేక అలంకరణలు చేశారు. ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగకుండా ఆలయ నిర్వాహకులు చేపట్టారు. నాల్గవ శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుంది. దీంతో స్వామి వారి దర్శన బాగ్యానికి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అలాగే ఆలయానికి వచ్చేభక్తులకు త్రాగునీరు, ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు కులశేఖర్ బట్టర్ పాల్గొన్నారు.

# ఘనంగా మరియ తల్లి జయంతి వేడుకలు

## - లోక ప్రదాయని ఆరోగ్యమాత

## - కనుల పండుగలా మరియ తల్లి ఉత్సవాలు

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



భూమి నలుచెరుగల వరకు మరియ తల్లి తెలియని వారంటూ ఎవరూ లేరని ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం మరియ తల్లి జయంతి ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారని మరియతల్లి దీవెనలు మీపై మీ కుటుంబాలపై సమృద్ధిగా దిగిరావాలని కడప అపోస్తులికా పాలనాధికారి మోస్ట్ రెవ డా.బిషప్ గాలి బాలి అన్నారు. ఆరోగ్యమాత ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆయన మరియ తల్లి జన్మదిన వేడుకల ప్రత్యేక దివ్యబలి పూజను జిల్లాలోని గురువులతో కలిసి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరియ తల్లి తన బిడ్డలైన వారి కుటుంబాలకు, వారు పిలువకనే ఆమె వెళ్తుందని వారికి కావాలల్సిన సహాయ సహకారాలు అందిస్తూ వారిని దీవెనలతో వరములతో నింపుతారని వివరించారు. పూజా కార్యక్రమానికి ముందు బిషప్‌ను గౌరవంగా ప్రత్యేకంగా అలంకరించారు. రెవ ఫాదర్ సంబటూరు సురేష్ రచించిన ఊజా సమయం పాటల సీడీని తండ్రిగారు ఆవిష్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, క్రైస్తవులతో చెక్క భజనలు నిర్వహించారు. అనంతరం మరియ తల్లి పతాకాన్ని అవరోదించడంతో ఇంతటితో వివిధ రూపాల్లో సహాయపడిన వారందరికీ పేరుమీదన కృతజ్ఞతలు పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఎండీ ప్రసాద్‌రావు తెలిపపారు. కార్యక్రమంలో మేత్రాసన కోశాధికారి ఫాదర్ పెండ్లికట్ల దేవదాస్, మల్టీ పర్పస్ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ ఫాదర్ బాలరాజు, పుణ్యక్షేత్ర సహాయ డైరెక్టర్ ఫాదర్ విల్సన్, ప్రొద్దుటూరు డీన్ గురువులు విజయబాబు, జిల్లా నుంచి వివిధ సంస్థల గురువులు, అమ్మగార్లు, శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్, తిరునాల కమిటటీ సభ్యులు, అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం



**వేంపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :**

వేంపల్లె మండలంలోని ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్.కె. వ్యాలీ ట్రిపుల్‌ఐటీలో శుక్రవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ సేవా సమితి విభాగాలు 3, 15 ఆధ్వర్యంలో వాలంటీర్లు క్యాంపస్‌లోను, పరిసరాల్లో ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించారు. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విశ్వనాథరెడ్డి, డాక్టర్ మధుసూధన్‌రెడ్డిలు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోటీ పడాలన్న ఆధునిక సమాజంలో టెక్నాలజీ ఎంతో అవసరం అన్నారు. ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలని చదువు కేవలం ఉద్యోగం కోసం కాకుండా సమాజాభివృద్ధికి, సొంత పరిజ్ఞానానికి అవసరం అని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చేయూత రావాలని డైరెక్టరు సంధ్యారాణి కోరారు.

# విద్యార్థులకు విద్యతో పాటుమె క్రీడలు ఎంతో ముఖ్యం

## - సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కలికిరి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని కలికిరి పంచాయతీ సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కలికిరి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ పాఠశాలలో క్రీడాకారుల ఎంపిక కోసం మండలంలోని పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కలికిరి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద పర్యవేక్షణలో ఎంపిక జరిగింది. ఈ ఎంపికలో కలికిరి జడ్పీ బాలుర పాఠశాల నుంచి 25 మంది విద్యార్థులు, అలాగే చదివేవాండ్లపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 30 మంది, మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల 28 మంది, ఇండియన్ పబ్లిక్ ప్రైవేటు స్కూలు నుంచి నలుగురు, జడ్పీఉర్దూ గడి పాఠశాల నుంచి 15 మంది, జడ్పీ తెలుగు మహల్ పాఠశాల నుంచి 10 మంది, కలికిరి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల నుంచి 20 మంది విద్యార్థులు మండల స్థాయి క్రీడా పోటీల్లో ఎంపికయ్యారు. వీరందరిని నియోజకవర్గస్థాయి పోటీల్లో పాల్గొంటారని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్ముగం, సి.రఘు, నియాజ్ ఉన్నీసా, పృద్వీ, ఎం.గీత, ముబారక్, ఎన్.వెంకటరమణారెడ్డి, ఉమ్మర్‌ఖాన్, మండల కోఆర్డినేటర్ టి.రెడ్డిమోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# తనుకువారిపల్లెలో మంచినీటి సమస్య పరిష్కారం

**కలికిరి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీకి చెందిన తనుకువారిపల్లెలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి గాయత్రిల ఆధ్వర్యంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది. గ్రామంలో పైపులైను మరమ్మతులకు గురై మంచినీటి సమస్య తలెత్తింది. సమాచారం తెలుసుకున్న సర్పంచ్ గ్రామాన్ని సందర్శించి పైపులైను మరమ్మతులు చేయించి మంచినీటి సమస్య పరిష్కరించారు. అదే విధంగా గ్రామంలో కొత్త ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీల్లో అందుబాటులో ఉండి ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే వాటిని పరిష్కరిస్తూ గ్రామంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



**మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా, అందులో ఒకరి పరిస్థితి విషమంగా మారింది. తమిళనాడుకు చెందిన విజయమనోహర్(47) లారీడ్రైవర్. ఈనేపథ్యంలో శుక్రవారం అనంతపురం జిల్లా తాడిపత్రి నుంచి కడప బండల లోడుతో తమిళనాడుకు బయలుదేరాడు. దారిలో కురబలకోట మండలం దొమ్మన్నబావి సమీపంలో ముందు వెలుతున్న కారును ఢీ కొట్టి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌తో పాటు కారులో ప్రయాణిస్తున్న పిటిఎం మండలం మల్లెలకు చెందిన బాలక్రిష్ణశాస్త్రి(65)లు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. బాలక్రిష్ణశాస్త్రీ పరిస్థితి విషమంగా మారడంతో బెంగుళూరుకు రెఫర్ చేశారు. ఈ మేరకు ముదివేడు పోలీసులు కేసు నమోదు చేశారు.

# పంచాలమర్రి పల్లె బాటలో హర్షాతిరేకాలు



**తంబళ్లపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

పల్లెబాట కార్యక్రమంలో ప్రతి గ్రామంలో ప్రజల నుంచి హర్షాతిరేకాలు మిన్నంటాయి. స్థానిక వైకాపా యువ నాయకుడు ఎల్ఏసీ రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పల్లెబాటలో ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి సారథ్యంలో గడప గడపలో ప్రజా ప్రతినిధులు సమస్యలపై జల్లెడ పట్టారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో మా చిరకాల వాంఛ మూలపల్లి నుంచి దేవరబురుజు లింకు రోడ్డుకు తారు రోడ్డు వేయడం చిరస్మరణీయమని కొనియాడారు. అదే విధంగా స్థానికంగా సమస్యలు ఎప్పటికప్పుడు సచివాలయం ఉద్యోగులు పరిష్కరించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కోటిరెడ్డి, కరీం, ఎంపీటీసీ కరీముల్లా, ఎర్రగుండ్లపల్లి శివారెడ్డి, గ్రామ అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ రవి, తిమ్మిరెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు భార్గవరెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, ఏపీఎం గంగాదర్, ఎంఈవో త్యాగరాజు,ఏఈలు అశోక్, హరినాథ్, సుజాత, ఉపాధి ఇంజినీరు రామన్న, సీసీ భవానీ శంకర్, సర్పంచ్‌లు నగేష్, బద్రి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వాసవిమాతా అమ్మవారికి విశేషపూజలు

**అమ్మవారికి బంగారు ఆభరణాలకు సహకరించిన 102 మంది ఉభయదాతలకు ప్రత్యేక పూజలు**

**బద్వేల్ అర్బన్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త**



శ్రావణమాసం పురస్కరించుకుని శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే.వీ సుబ్బారావు సెక్రటరీ కొలిశెట్టి నాగరాజా తో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వాసవి మాత అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా ఆలయ అర్చకులు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు, అనంతరం అమ్మవారికి మూడు గ్రాములు బంగారు సహకరించిన 102 మంది శాశ్వత ఉబయదారుల చేతుల మీదుగా వాసవి మాత అమ్మవారికి ప్రత్యేక అభిషేకం కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచనాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు, అనంతరం శాశ్వత ఉబయదారులకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు, శ్రావణమాసం సందర్భంగా విశేష సంఖ్యలో భక్తులందరూ శ్రీ వాసవి మాత అమ్మవారిని దర్శించుకొని కాయ కర్పూరం సమర్పించుకుని మొక్కులను తీర్చుకున్నారు భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగ కుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగింది, అనంతరం రాత్రి సామూ హిక కుంకుమ అర్చన అమ్మవారి గుడి ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

శ్రీవారికి విశేష పూజలు : బద్వేల్ పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలిసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం దేవతీ వెంకట సుబ్బారావు సతీమణి దేవతి లలిత ఆర్యవైశ్య మహిళా మండలి జిల్లా కోశాధికారి వారి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకంలో పాల్గొన్నారు, అనంతరం వారికి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ మాడపూర్ రమణ పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**నందలూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త**

నందలూరు మండలం టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు పోలంకి గణేష్‌బాబుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం జరిగింది. అదే పాఠశాలకు చెందిన తోటి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసులు ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇతను గణితంలో చెయ్యేరునదిలో పడిన 10 మంది విద్యార్థులను కాపాడి షరీఫ్ అనే ఒకతన్ని నేషనల్ టెన్నీస్‌బాల్, క్రికెట్‌లో పంపించాడు. జావిద్ అనే అతన్ని రబ్బీలో రాష్ట్రస్థాయికి పంపించారు. టంగుటూరు పాఠశాలలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని పిల్లలందరిని ఉత్సాహంతో ప్రతి కార్యక్రమంలోనూ ముందుకు తీసుకుపోతున్న పోలంకి గణేష్‌బాబుకిఉ త్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు రావడం మాకు సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రమేష్, మస్తానయ్య, ఎస్‌టియు మోహన్‌రాజు, ఉపాధ్యాయ బృందం , తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో కరెంటు బిల్లు ముట్టుకుంటే షాక్

**వేంపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :**

వైకాపా ప్రభుత్వ పాలనలో కరెంటు బిల్లు ముట్టుకుంటే షాక్ కొడుతోందని ఏపీసీసీ మీడియా మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైకాపా పాలనలో ఒకవైపు కరెంటు కోతలు, మరోవైపు కరెంటు ఛార్జిల వాతలతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగన్ తన పేరును బాదుడురెడ్డిగా, కోతలరెడ్డిగా మార్చుకుంటే మంచిదని ఎద్దేవా చేశారు. వైకాపా అధికారంలోకి వస్తే కరెంటు ఛార్జిలు పెంచము.. ఇంకా తగ్గిస్తామని ఎన్నికలకు ముందు జగన్ ఊరూ వాడా దండోరా వేశారన్నారు. అధికారంలోకివచ్చాక పెంచుడే పెంచుడు.. బాదుడే బాదుడు.. దంచుడే దంచుడుగా ఉందన్నారు. వచ్చే ఎన్నికలలో విద్యుత్ వినియోగదారులు వైకాపాకు రివర్స్ షాక్ ఇవ్వక తప్పదని తులసిరెడ్డి హెచ్చరించారు.

## జగనన్న సురక్షతో మెరుగైన వైద్య సేవలు



**దువ్వూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరు నెలలో ప్రవేశపెట్టే జగనన్న సురక్షతో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని దువ్వూరు పీహెచ్‌సీ వైద్యాధికారులు డా.షమీరా, సురేష్‌బాబులు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై శిక్షణ, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ అక్టోబరు నెలలో 13రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందని ఇందులో భాగంగా సచివాలయ పరిధిలో స్పెషలిస్టు డాక్టర్ల పర్యవేక్షణలో ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు.ముందుగా ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు వెళ్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తారని ఏవైనా జబ్బులున్న వారిని గుర్తించి వారిని క్యాంప్‌కు తీసుకొచ్చేలా చేస్తారన్నారు. రోగులను 104 ద్వారా తరలిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, డా.రోహిణి, వైద్యసిబ్బంది మురళీధర్, శాంతకుమారి, విజయకుమారి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంపై అవగాహన

**పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 08ప్రభాతవార్త:**

బి.కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం పై వైద్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పిలకు అవగాహన కార్యక్రమం శుక్రవారం వైద్యాధికారులు డాక్టర్ వినీత్‌కుమార్‌రాజు, డాక్టర్ ఉదయ్‌కిరణ్‌ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వినీత్‌కుమార్ రాజు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి అన్ని సచివాలయాల పరిధిలోని గ్రామాలలో వాలంటీర్స్ ఇంటింటి సర్వే, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో చిన్నిపిల్లలు, గర్భిణీ స్త్రీలు, బరువు తక్కువ ఉన్న పిల్లలు, బాలింతలు, అనీమియా ఉన్నవారిని గుర్తించాలన్నారు. ప్రజల ఆరోగ్య అవసరాలను వైద్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పిలు ఇంటింటి సర్వేలో గుర్తించాలన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం పట్ల సూపర్‌వైజర్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగమణి, ఆరోగ్యపర్యవేక్షకులు జాన్‌విలియం, విజయలక్ష్మి,ఎల్.డి. కంప్యూటర్ రాజమ్మ,హెల్త్‌అసిస్టెంట్ రామతీర్థం, వైద్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

## నూర్‌బాషా దూదేకుల ముస్లీం సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా పాలగిరి రెడ్డి అజీజ్

**పీలేరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్తః**

పీలేరు మండలం నూర్‌బాషా దూదేకుల ముస్లీం సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా పాలగిరి రెడ్డి అజీజ్‌ను అన్నమయ్య జిల్లా నూర్‌బాషా దూదేకుల ముస్లీం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా పాలగిరి మౌలా ,రాయచోటి మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఫయాజుర్ రెహమాన్ రాయచోటి నియోజకవర్గ సంఘం అధ్యక్షులు వెండికట్ల అజ్మతుల్లా ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు పాలగిరి మౌలా మాట్లాడుతూ రాజకీయాల్లో కులమతాలకు అతీతంగా అందరూపైకి రావాలని అందరి కులాల సమస్యలను పరిష్కరించేందుకు ఎవరో ఒకరు ముందుండి కషిచేయాలి అని చెప్పారు. అనంతరం పాలగిరి రెడ్డి అజీజ్ మాట్లాడుతూ నూర్‌బాషా సోదరుల సమస్యలు పరిష్కరించడంలో శక్తి వంచన లేకుండా పనిచేస్తాననినాకు ఈపదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో రాయచోటిమున్సిపల్ వైస్ ఛైర్మన్ జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే జాతీయ లోక్ అదాలత్

**– జిల్లా వ్యాప్తంగా 24 బెంచీలు ఏర్పాటు**

**కడప లీగల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూ ఢిల్లీ మరియు ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా శనివారం జరగనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను వినియోగించుకోవాలని నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు ఫుల్ అడిషనల్ ఛార్జ్ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప, ఎం.ప్రదీప్‌కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ, ఫుల్ అడిషనల్ ఛార్జ్ సెక్రటరీ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కడప వారు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 24 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌లో తమ కేసులను రాజీ చేసుకొని సత్వరం న్యాయం పొందవచ్చని న్యాయవాదులు, రెవెన్యూ అధికారులు, బ్యాంక్ అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు, లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు, చిట్‌ఫండ్ కంపెనీ ప్రతినిధులు, రవాణాశాఖాధికారులు జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని కోరారు.

## నూతన పోలీసు పరేడ్ గ్రౌండ్ గ్యాలరీని ప్రారంభించిన జిల్లా ఎస్పీ అన్బురాజన్



**కడప క్రైం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఉన్న నూతన పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన వీక్షకుల గ్యాలరీని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, ప్రొద్దుటూరు అదనపు ఎస్పీ ప్రేరణకుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, ఏఆర్‌డీఎస్పీ రమణయ్య, ఆర్ఐలు వీరేష్, సోమశేఖర్ నాయక్, శ్రీశైలంరెడ్డి, ఆనంద్, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర ప్రారంభమైన ఆటలపోటీలు



**గోపవరం,సెప్టంబర్ 8 ప్రభాతవార్త;**

మండలంలోని గోపవరం జూనియర్ బాలికల కాలేజి ఆవరణంలో శుక్రవారం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు ప్రారంభం అయ్యాయి.కార్యదర్శి విజయకుమార్, పిడి జిలానీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది,అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువుతో పాటు ఆటల పోటీల పై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఆటల వల్ల సంపూర్ణారోగ్యం లభిస్తుందన్నారు. ఆటల పోటీలలో పాల్గొనే ముందు ఏవిధమైన జాగ్రత్తలు పాటించాలనే విషయాన్ని బాలికలకు వివరించారు.కార్యక్రమంలో కాలేజీ బాలికలు పాల్గొన్నారు.

## ఒటరు వెరిఫికేషన్ పక్కాగా నిర్వహించాలి



**ఒంటిమిట్ట సెప్టెంబర్ 8 ప్రబాతవార్త:**

ఒటర్ వెరిఫికేషన్‌ను బిఎల్‌ఏ ద్వారా పూర్తి స్థాయిలో వెరిఫీ చేయించి చనిపోయిన, ఊరు వదిలి వెళ్ళిపోయినవారు, విదేశాలలో ఉన్నవారు డబుల్ ఎంట్రీ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కోత్త ఒట్లు నమెదు చేయంచడం చేయాలని టిడిపి నాయకులు తెలిపారు. శుక్రవారం మండలంలోని ఫాదీఖానాలో మండల తెలుగు దేశం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ జాతీయ ఆధ్యక్షుల ఆదేశాల మేరకు ఒటర్ వెరిఫికేషన్,భవిషత్తుకు గ్యారంటీ కార్యక్రమాలు రిజిస్ట్రేషన్, వాలంటీర్లకు దీటుగా కుటుంబ సాదికార కమిటిలు వంటి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలోరాజంపేట టిడిపి ఇన్‌చార్జి బత్యాల చెంగల్‌రాయుడు,మండల పార్టీ ఆద్యక్షుడు నరసింహారెడ్డి, మండల ప్రదాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు,నాయకులు ఒబినేని సుబ్బయ్య, న్యాయవాది రామదాసు,పాముర సుబ్రమణ్యం,కిరణ్‌స్వామి, కృష్ణ పాల్గోన్నరు.

## వినాయకచవితిని సామరస్యంగా జరుపుకోండి

**చిన్నమండెం, సెప్టెంబరు 8 ప్రభాతవార్తః**

ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా వినాయక చవితి పండుగను జరుపుకోవాలని మండల ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే వినాయక చవితి అగ్రహాలు పెట్టుకొదలచిన వారు పోలీస్ స్టేషన్ లో తెలిపి పోలీసులు అనుమతి తీసుకోవాలన్నారు. అలాగే ఎన్ని రోజులు విగ్రహాన్ని ఉంచుతారో ముందుగానే తెలపాలన్నారు. అలాగే మండపం రక్షణ విధానాల్లో భాగంగా, విద్యుత్ శాఖ నుండి అనుమతి ఉండాలన్నారు. వినాయక విగ్రహాల వద్ద మైక్ పెట్టదలచినవారు డి.యస్.పి, రాయచోటి వారి అనుమతి ఉండాలన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**చిట్వేలి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త**



శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా చిట్వేలి గ్రామ పరిధిలోని పాతచిట్వేలిలో శ్రీ వీరభద్రస్వామి సమేతంగా వెలసి ఉన్న శ్రీభద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కుంకుమార్చన, మంగళహారతి, దీప దూప నైవేద్య రాహు కాల పూజలను ఆలయ అర్చకులు మృత్యుంజయ చేపట్టారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ఆలయ పెద్దలు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు.

## ప్రజారోగ్యం, సంక్షేమం పట్టించుకోని వైకాపా ప్రభుత్వం



**వేంపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :**

ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల వైకాపా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని టీడీపీ వేంపల్లె మండల కన్వీనరు రామమునిరెడ్డి, పరిశీలకుడు రఘునాథరెడ్డిలు విమర్శించారు. శుక్రవారం వేంపల్లె మండలంలోని ముతుకూరులో బాబుషూరిటి.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వీధిలో మురికినీరు నిల్వ ఉందని, గ్రామస్థులు నాయకుల దృష్టికి తెచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ముతుకూరులో గత కొన్నేళ్లుగా మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నా నివారణ చర్యలుచేపట్టడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. గ్రామ స్వరాజ్యమే తమ లక్ష్యమని చెప్పుకునే ప్రభుత్వం సీఎం ఇలాకాలో చర్యలు చేపట్టకపోవడం దారుణం అన్నారు. అభివృద్ధి పనులకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న నాయకులకు ముతుకూరు గ్రామంలోని రోడ్ల పరిస్థితి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వైకాపా పాలనపై అన్ని వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పక్కీరారెడ్డి, గంగిరెడ్డి, గంగాధర్‌రెడ్డి, జయరాం, లక్ష్మినారాయణ, వీరభద్ర, మహమ్మద్, డక్కా రమేష్, శ్రీనివాసులు, మారుతి, వేమకుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో వలంటీరుకు ఏడాదిజైలు శిక్ష

**పీలేరు,సెప్టెంబరు 8 ప్రభాతవార్తః**

వ్యక్తిపై కత్తి తో దాడిచేసి హత్య చేసేందుకు యత్నించినకేసులో ఓ వలంటీరు పీలేరులోని అడిషినల్ సెషన్సు జడ్జి కోర్టు ఏడాది జైలు శిక్ష రూ.10500లు జరిమానా విధించింది. పీలేరులో శుక్రవారం చర్చినీయాంశం. అయిన ఈకేసు పూర్వాపరాలిలా ఉన్నాయి. కేవి.పల్లెమండలం పంచాయతీ పరిధిలోని బండ వడ్డిపల్లెలో పి.శ్రీనివవాసులు(35) అనే వ్యక్తి వలంటీరుగా పనిచేస్తున్నాడు.2020 ఏప్రిల్ నెల 4వ తేదీన కరోనాసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన రూ.వెయ్యి ఆర్థిక సహాయం పంపిణీలోతనకు అన్యాయం జరిగిందంటూ అదే గ్రామానికి చెందిన విశ్వనాథ్, వలంటీరు శ్రీనివాసులు ప్రశ్నించాడు.దీంతో కోపోద్రిక్తుడైన శ్రీనివాసులు విశ్వనాథ్‌పై కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈసంఘటనపై విశ్వనాథ్ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేవి.పల్లె పోలీసులు కేసు నమోదు చేసి శ్రీనివాసులును అప్పట్లో అరెస్టు చేశారు. కేసుపీలేరులోని అడిషినల్ సెషన్సు జడ్జి కోర్టులో విచారణ జరిగింది. కేసు పూర్వాపరాలుపరిశీలించిన న్యాయమూర్తి ఎం.శ్రీనివాసులునాయక్ శుక్రవారం తీర్పు వెలువరించారు. విశ్వనాథ్‌పై హత్యాయత్నానికి పాల్పడిన వలంటీరు శ్రీనివాసులుకు ఏడాది జైలు శిక్ష రూ.10500 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. బాధితుడి తరఫున ఏపీపీ రఫీ అన్సారీ వాధించగా వలంటీరు తరపున న్యాయవాధి మధుసూదన్‌రెడ్డి వాదనలు వినిపించారు. హత్యాయత్నం కేసులో ఓ వలంటీరుకు జైలు శిక్ష పడిందన్న విషయం శుక్రవారం పీలేరులో దావానంలా వ్యాపించింది.

## ఇనాం భూములను గుర్తించండి

**– భూ సమస్యలకు స్వస్తి చెప్పండి – తహసీల్దార్ పుల్లారెడ్డి**



**ఓబులవారిపల్లె, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

ఇనాం భూములు దేవాలయాల మాన్యాలు భూములను పరిశీలించి ఆ భూములు అనుభవిస్తున్న వవారికి ఎలా వచ్చాయి వాటిని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తహసీల్దార్ పుల్లారెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఉద్దేశించి మాట్లాడుతూ ఇనాం భూముల ఎవరు అనుభవిస్తున్నారు వారికి ఎలా వచ్చాయి, క్రయ విక్రయాల జరిగాయాలు జరిగాయా లేదా వారు ఆక్రమించి అనుభవిస్తున్నారా తదితర వివరాలను సేకరించి ఈకేవైసీ చేయించి ఆధార్, ఫోన్ నంబరు లింక్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలు ఉన్నట్లయితే వాటి పరిష్కార మార్గాలు చూపి శాంతియుతంగా రైతులకు అవగాహన కల్పించి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్ సదానంద, ఆర్ఐ రామ్మోహన్, వీఆర్వోలు వెంకట కృష్ణయ్య, హరిప్రసాద్, నరసింహులు, ప్రమీల, శ్రీనివాసరాజు, మనోహర్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంయస్ఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా విజయవంతం



**ప్రొద్దుటూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు మరియు సి ఎం ఎస్ ఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతం అయింది. గత పది రోజులుగా జాబ్ మేళాలో పాల్గొనే అభ్యర్థులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సమాచారం అందించిన విషయం తెలిసిందే. ఆన్లైన్లో అభ్యర్థుల రిజిస్ట్రేషన్ లకు ఎంతో స్పందన రావడమే కాకుండా శుక్రవారం ఉదయం 9 గంటల నుండి ఎస్ఆర్ఐటి ఆశాలలో నేరుగా రిజిస్ట్రేషన్ ల సంఖ్య ఆన్లైన్ కన్న రెండు రెట్లు స్పందన రావడం విశేషం. ఈ సందర్భంగా నిర్వాహకులు సీఎం సురేష్ నాయుడు మాట్లాడుతూ మొదట 40 కంపెనీలతో 500 మందికి ఉద్యోగాలు కల్పించాలన్న మా లక్ష్యం అన్నారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాలుగేళ్ల కాలంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేని కారణంగా జాబ్ మేళాకు స్పందన పెరిగిందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం లో యువత ఇంత పెద్ద ఎత్తున జాబ్ మేళాకు తరలి రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మొదట 40 కంపెనీలతో తాము ఒప్పందం కుదుర్చుకున్నా నిరుద్యోగుల స్పందన చూసి మొత్తం 72 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనేలా కృషి చేశామన్నారు. ఈ సందర్భంగా నాలుగు వేల మంది నిరుద్యోగులు పాల్గొనగా అందులో 1014 ఉద్యోగాలకు ఎన్నిక కాగా అందులో 700 మందికి ఉద్యోగాలు పొందారు మిగిలిన 314 మంది వ్రాత పరీక్షకు హాజరు కావలసి ఉందని తెలిపారు. ఈ జాబ్ మేళాకు అపూర్వ స్పందన రావడం కల్పించడం తనకు సంతోషంగా ఉందని ఉద్వేగంగా తెలిపారు. భవిష్యత్తులో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇలాంటి జాబ్ మేళా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించేలా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా జాబ్ మేళా విజయవంతం చేయడానికి సహకరించిన ఎస్ఆర్ఐటి కళాశాల యాజమాన్యం బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డికి, సిబ్బందికి మరియు తోటి టిడిపి నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎస్ఆర్ఐటి కళాశాల చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్ తెలుగు యువత రాష్ట్రఅధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు పాల్గొన్నారు.

## మోచంపేట శ్రీలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో శ్రీకృష్ణ జయంతి వేడుకలు

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



కడప మోచంపేట శ్రీ అహోబిలమఠం శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి సన్నిధిలో గురువారం శ్రీ కృష్ణ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నరసింహం రాఘవాచారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ పరామత్మునిగా అవతరించిన దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కార్యక్రమాలను గావించారు. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, విశేషాలంకరణ, విశేష పూజలు, తదితర పూజా కార్యక్రమాలు, సాయంత్రం వటపత్రసాయి, ఊంజల్ సేవ, కోలాటం, సామూహిక శ్రీ విష్ణు సహస్ర నామార్చన కార్యక్రమలు చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి ఎస్‌జిఎఫ్‌ఐ ఆటల పోటీలు



**చిట్వేలి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త**

చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఎస్‌జిఎఫ్‌ఐ ఆటల పోటీలు శుక్రవారంతో ముగిశాయి. స్థానికంగా ప్రతిభ కనబరచిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఎబిఎన్ ప్రసాద్ సూచించారు. పిడిలు షబ్బీర్‌అహ్మద్, సుభాషినిలు ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేక మెళుకువలను సూచించారు. ఈ కార్యక్రమంలో పిడిలు ప్రమీల, చిట్టిబాబు, రుక్సానా, ఎన్‌సిసి అధికారి రాజశేఖర్, బాలరాజు, దుర్గరాజు, సుభాష్ చంద్రబోస్, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన పిల్లలను హోంకేర్‌కు తరలింపు

**నందలూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త**

నందలూరు మండలం రైల్వేస్టేషన్ పరిధిలో గురువారం రాత్రి తప్పిపోయిన ఇద్దరు పిల్లలు సాయిలక్ష్మీ(6), యేసయ్య(1.5)లను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి వచ్చిన నందలూరు పోలీసులు వారిని పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి వివరాలు సేకరించే ప్రయత్నం చేయగా వారి తండ్రి మల్లేష్ అని మాత్రమే చెప్పారని, పూర్తి సమాచారం వచ్చేవరకు వారిని శిశు గృహ చైల్డ్ వెల్ఫేర్ కడపకు తరలించినట్లు ఎస్ఐ అబ్దుల్ జహీర్ తెలిపారు. దీనిపై పూర్తి విచారణ జరిపి వివరాలు తెలియజేస్తామని ఆయన అన్నారు.

# వైభవంగా ముగిసిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**– పురవీధుల్లో దర్శనమిచ్చిన శ్రీకృష్ణభగవానుడు – అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**బద్వేల్ అర్బన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**



బద్వేలు పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీకృష్ణ దేవస్థానంలో శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని ఈనెల 6వ తేదీ నుంచి 3 రోజుల పాటు ఆలయ కమిటీ అధ్యక్షులు చిట్టిబోయిన చెన్నయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సన్నిబోయిన సుబ్బరాయుడు యాదవ్, ప్రధాన కార్యదర్శి సంటెయ్య, ఉపాధ్యక్షులు నరసింహులు, కోలా వెంకట సుబ్బయ్య, సహాయ కార్యదర్శులు పి.నాగేశ్వరరావు, వెంకటరత్నం, వైసీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, ఆర్థిక శాఖ కార్యదర్శులు రామనబోయిన శ్రీనివాసులు యాదవ్, అంకయ్య, జి.ప్రసాద్‌తో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. చివరి రోజు శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలలో భాగంగా తెల్లవారుజామునుంచే కులమతాలకు అతీతంగా పలువురు భక్తాదులు భక్తిశ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకొని కాయ, కర్పూరం సమర్పించుకున్నారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అడా ఛైర్మన్ చిన్నసాని గురుమోహన్, యాదవ సంఘం అధ్యక్షులు బుర్రి రాజా యాదవ్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్లు గోపాల్‌స్వామి, సాయికృష్ణ, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవీ సుబ్బారావుతో పాటు పలువురి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం పలువురు ఉట్టి కొట్టే కార్యక్రమం చేపట్టారు. ఉట్టి విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్న పలువురికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం పురవీధుల్లో శ్రీకృష్ణుడు భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామస్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అకట్టుకునేలా నిలిచాయి. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ జిల్లాకే తలమానికంగా బద్వేలు పట్టణంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో 3 రోజుల పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు కన్నుల పండువగా నిర్వహించడం సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అన్ని దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది శ్రీకృష్ణాష్టమి వేడుకలు చాలా వైభవంగా నిర్వహించారని అడా ఛైర్మన్ సింగసాని గురుమోహన్‌తో పాటు పలువురు యాదవ సంఘం కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కుమార్‌రాజు, బి.రమణ, శ్రీనివాసులు యాదవ్, కుప్పాల రమణ, గోగుల నరసింహ యాదవ్‌తో పాటు పలువురు యాదవ సంఘం నాయకులు, పలువురు నాయకులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.